SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 838 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 28-06-2026

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ




- చేనేత హస్తకళల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు బాధ్యతలు
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్

## కూటమి సర్కార్‌లో మహిళలకు రూ. 6,000 కోట్ల ప్రయోజనం అందలేదు

- "చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్ధానాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపిస్తోంది
- స్వయం సహాయక గ్రూపు రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చింది
- మా ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ కింద రూ. 4,969 కోట్లు చెల్లించాం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని వైఎస్ జగన్ ఆరోపించారు.




## పారిశ్రామికవేత్తల కోసం వారానికి ఒక రోజు కేటాయిస్తా...

- హైదరాబాద్ ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది
- ఈవీ వాహనాలపై 100% రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు
- ప్రభుత్వం, పరిశ్రమల మధ్య ఎఫ్‌టీసీసీఐ ఒక బలమైన వారధిగా పనిచేస్తోంది

హైదరాబాద్: పారిశ్రామికవేత్తల కోసం వారానికి ఒక రోజు కేటాయిస్తానని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా చిన్న పరిశ్రమలకు, మహిళా, గ్రామీణ పారిశ్రామికవేత్తలకు అందాలనేదే

## ప్రభుత్వం కోసం కష్టపడే ఉద్యోగుల భద్రతను కాపాడటం తమ బాధ్యత




అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## వెనెజువెలా జంట భూకంపాలు.. 40వేల మంది మిస్సింగ్




ఆ ఒక్క నగరంలోనే 100 భవనాలు కూలి..
ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు
ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడి

ఢిల్లీ: లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని



## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు.. ఉత్తర్వులు జారీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవలే కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ ఆయన్ను పేరెంట్ కేడర్‌కు బదిలీ చేసింది. మూడు రోజుల క్రితం ఆయన కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కే. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సంజయ్ జాజును రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## నీళ్ల మంత్రి ఉత్తమ్‌ను కూడా బయట కూర్చోబెట్టేంత సీక్రెట్ ఏముంది..?

### తెలంగాణకు రేవంత్ అన్యాయం: హరీష్‌రావు

- సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చారిత్రక ఒప్పందం అంటున్న రేవంత్.. ఆ ఒప్పందం ఏమిటో స్పష్టత ఇవ్వాలన్నారు.
- కర్ణాటకలో జరిగిన మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సీక్రెట్ సమావేశమేంటో బయటపెట్టాలంటూ మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.



కర్ణాటకలో జరిగిన మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సీక్రెట్ సమావేశమేంటో బయటపెట్టాలంటూ మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చారిత్రక ఒప్పందం అంటున్న రేవంత్.. ఆ ఒప్పందం ఏమిటో స్పష్టత ఇవ్వాలన్నారు."కోల్డ్ స్టోరేజ్‌లోకి వెళ్లిన గుండ్రేవుల మిగతా 2 లో




## లిస్టులో ఆర్‌బీఐ మాజీ గవర్నర్?

కేంద్ర కేబినెట్‌లో భారీ మార్పులు..
జూన్ 28 (ఆదివారం) లేదా జూన్ 29 (సోమవారం) మంత్రివర్గ విస్తరణ, శాఖల పునర్విభజన జరిగే అవకాశం

ఢిల్లీ: కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశాలపై ఢిల్లీ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. జూన్ 28 (ఆదివారం) లేదా జూన్ 29 (సోమవారం) మంత్రివర్గ

## ప్రైవేటు కాలేజీల్లో ఫీజుల వసూలు.. ప్రభుత్వానికి విజయశాంతి కీలక ప్రతిపాదన




- ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ కాలేజీలు కనీస ప్రమాణాలు పాటించాలి

## అందరికీ సంపూర్ణ ఆరోగ్యం కోసమే
# సంజీవని పథకం

### నదుల అనుసంధానం నా జీవిత లక్ష్యం

- గొడ్డలి పార్టీ వల్ల చేటే..
- వైసీపీ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు.
- ప్రజల కోసమే కూటమి ఏర్పడిందన్నారు. శనివారం జిల్లాలోని గిద్దలూరు మండలం కిష్టంశెట్టిపల్లిలో సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల 3 వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు.



వైసీపీ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. ప్రజల కోసమే కూటమి ఏర్పడిందన్నారు. శనివారం జిల్లాలోని మిగతా 2 లో




## నిరుద్యోగుల కోసం జులైలో 'నైపుణ్యం' పోర్టల్ ఆవిష్కరణ

- అధ్యాపక పోస్టుల భర్తీ వేగవంతం చేయండి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- అన్ని ప్రభుత్వ ఐటీఐలలో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు
- ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు
- ఓంక్యాప్ ద్వారా వచ్చే నెలలో 146 మందికి విదేశీ ఉద్యోగాలు



## సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం మౌలిక సదుపాయాలను నాశనం చేసింది

ప్రముఖ దర్శకుడు భాగ్యరాజ్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం
సాయికృష్ణ అదృశ్యం... వైసీపీ నేతలపై పవన్ కల్యాణ్ ఫైర్
క్రిమినల్స్‌కు కులం అంటగట్టే సంస్కృతిని తీవ్రంగా ఖండించిన పవన్ కల్యాణ్
యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన సాయికృష్ణను వెనకేసుకురావడంపై మండిపాటు
బీసీలు ఐక్యంగా ఉండి, అడిగే స్థితి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలని పిలుపు
నిజమైన కార్యకర్తలను గుర్తించి, నాయకులుగా తీర్చిదిద్దేందుకే పార్టీ నిర్మాణ కమిటీలు

జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుల రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నేరస్థులకు, క్రిమినల్స్‌కు కులం రంగు పులిమి రాజకీయ ప్రయోజనం పొందాలని చూసే సంస్కృతిని తీవ్రంగా ఖండించారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసును ప్రస్తావిస్తూ.. 14 ఏళ్ల అమ్మాయిని మూడు రోజుల పాటు గదిలో బంధించి హింసించిన ఓ కుర్రోడి అదృశ్యంపై కేసు నడుస్తోందని, ఓ క్రిమినల్‌కు కులం అంటగట్టి కొందరు ఎలా వెనకేసుకొస్తారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిందితుడి తల్లి బాధను నేను అర్థం చేసుకోగలను. అది వేరు. మిగతా 2 లో

# యు. కొత్తపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల



డోన్ టౌన్, జూన్ 27,(సీమ కిరణం న్యూస్): రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా డోన్ మండలంలోని యు.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిడిఎంఎస్) అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పిడిఎంఎస్) పద్ధతిలో విత్తనాలు వేయడం వల్ల తొలి వర్షాలతోనే పంట వేగంగా మొలకెత్తి, సాగు ఆలస్యం తగ్గడంతో పాటు దిగుబడి పెరిగే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, శాస్త్రీయ సలహాలను పాటించి ఆధునిక సాగుపద్ధతులనుఅవలంబించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక మార్గదర్శకాలు మరియు రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతుకు అండగా నిలుస్తోందని తెలిపారు.డోన్ నియోజకవర్గంలోని ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు అన్ని విధాలా సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమమునకు వ్యవసాయ శాఖ డోన్, ఏ.డి. ఎం. సునీత, డోన్ ప్రాంతీయ పశువైద్యశాల ఏ.డి, డాక్టర్ ఆర్ నాగరాజు, డోన్ ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎస్. శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు ఓబులాపురం శేషారెడ్డి, యు. కొత్తపల్లి నాయకులు రంజిత్, యు. కొత్తపల్లి పశువైద్యాధికారి కె. పద్మావతి దేవి, ఏ ఈ ఓ మధు, వి ఏ ఏ సులోచన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రంగారెడ్డి, మనోహర్, లోకేష్ పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమావేశ




ప్రాంగణంలో పిఎండిఎస్ గురించి ప్రదర్శన నిర్వహించడం అయినది మరియు విత్తన గుళికలు తయారు చేయు విధానం గురించి రైతులకు వివరించడమైనది. డా. నాగరాజు యాడ్ మాట్లాడుతూ పిఎండిఎస్ వలన కలిగే లాభాలు: ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధి మరియు నేల సారం పెరుగుదల, పశుగ్రాసాల సాగు, పాల ఉత్పత్తి పెరుగుదల, స్వల్పకాలిక మిశ్రమ పంటల వలన చీడపీడల ప్రభావం తగ్గుదల, ఏడాది పొడవునా భూమి పంటలతో కప్పబడి ఉండటం వలన తదుపరి ప్రధాన పంటకు అనుకూలం, ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయం, అంతర పంటల సాగుకు అనుకూలం అని రైతులకు వివరించారు.

# బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణకు భారీ ఏర్పాట్లు

**జూలై 1 నుంచి 15 వరకు తండాల్లో జెండా పండుగ**

**జూలై 19న హైదరాబాద్‌లో మహా బంజారా సమ్మేళనం**

కర్నూలు ప్రతినిధి, జూన్ 27, (సీమకిరణం న్యూస్): బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కైలాస్ నాయక్ తెలిపారు. కర్నూలు జిల్లా బిర్లా కాంపౌండ్‌లోని ఎల్‌హెచ్‌పీఎస్ కార్యాలయంలో బంజారా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా నాయకుడు నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్. కైలాస్ నాయక్ సంఘం లక్ష్యాలు, గత 30 సంవత్సరాల పోరాటం, భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. లంబాడి హక్కుల పోరాట సమితి 1997 జూలై 1న స్థాపించబడిందని, ఈ ఏడాదితో సంఘం 30వ వసంతంలోకి అడుగుపెడుతోందన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా పూర్తిగా బంజారా జాతి హక్కుల సాధనే లక్ష్యంగా సంఘం పనిచేస్తోందని చెప్పారు. సంఘం చేపట్టిన ఉద్యమాల ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 4,000 ప్రత్యేక ఎస్టీ రిజర్వేషన్ గ్రామపంచాయతీలు సాధించడం చారిత్రక విజయమని





పేర్కొన్నారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలంలోని గూడెం భాయి తండాలో బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీ తేజవత్ బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. అలాగే జూలై 1 నుంచి 15 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి తండాలో బంజారాల ఆత్మగౌరవ జెండా పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 19న హైదరాబాద్‌లో దేశవ్యాప్తంగా బంజారా, లభాని, బాజీగర్, లంబాడి, సుగాలి, గవారియా, గ్వార్, సిరికిబంద్ తదితర పేర్లతో పిలువబడే బంజారా జాతి ప్రతినిధులతో మహా బంజారా సమ్మేళనం నిర్వహించనున్నట్లు చెప్పారు. బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బంజారా సోదరులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, రాము నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







కర్నూలు ప్రతినిధి, జూన్ 27, (సీమకిరణం న్యూస్): డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ (అటానమస్), కర్నూలులో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్), కర్నూలు సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా. కె. వెంకటేశ్వర్లు, ఎం.ఎస్. (ఆర్థో) ముఖ్య అతిథిగా పాల్గొని పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫార్మసీ విద్యార్థులు తమ విద్యను సమాజ సేవకు వినియోగించుకోవాలని, వృత్తి నైతిక విలువలను ఎల్లప్పుడూ పాటించాలని, రోగుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యంగా భావించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కళాశాల చైర్మన్ డా. కె.వి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీమతి ఎస్. విజయలక్ష్మమ్మ మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ విద్యార్థుల జీవితంలో ఒక కీలక మైలురాయని పేర్కొన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపాల్ డా. బి.వి. రమణ మాట్లాడుతూ, కళాశాలలో పొందిన విజ్ఞానం, నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించుకుని దేశ ఆరోగ్య రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా. జె. గోపాల కృష్ణ (డైరెక్టర్-- రీసెర్చ్ & డెవలప్‌మెంట్), డా. కె. చంద్రశేఖర్ (ఐక్యూఏసీ కోఆర్డినేటర్), డా. ఎం. శ్రీ రామచంద్ర (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్), డా. ఎన్.డి. నిజాముద్దీన్ (ప్రొఫెసర్ & హెడ్, బి.ఫార్మసీ), డా. బి. అరుణ (ప్రొఫెసర్ & హెడ్, ఫార్మ్.డి), డా. సి.ఎస్. పరమేశ్వరి (ప్రొఫెసర్ & హెడ్, ఎం.ఫార్మసీ), ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లను ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫార్మసీ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం చివరలో యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది పట్టభద్రులందరికీ అభినందనలు తెలియజేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.



# రైతన్న-మీకోసం కార్యక్రమంలో మత్స్యకారులకు అవగాహన





వెల్దుర్తి, జూన్ 27 (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని రాముల దేవాలయం సమీపంలో వ్యవసాయ అనుబంధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతన్న-మీకోసం" కార్యక్రమంలో భాగంగా శనివారం మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్యశాఖకు చెందిన జి. శ్రీనివాసులు (వీఎఫ్ఏ), నవీన్ కుమార్ (వాల్యూ చైన్ ఏఎఫ్‌సీఓఎఫ్) హరిజన మత్స్య సహకార సంఘం, మహిళా మత్స్య సహకార సంఘం సభ్యులకు మత్స్యశాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చెరువుల్లో క్యాప్టివ్ సీడ్ నర్సరీ పాండ్ ఏర్పాటు చేసి స్పాన్ దశలోని చేప పిల్లలను మూడు నెలల పాటు పెంచి అనంతరం చెరువుల్లో వదలడం ద్వారా చేప పిల్లల కొనుగోలు, రవాణా ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి ఎం ఎం ఎస్ వై ) పథకం కింద సాధారణ లబ్ధిదారులకు 40 శాతం, ఎస్సీ లబ్ధిదారులకు 60 శాతం సబ్సిడీతో ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు రుణాల ద్వారా వలలు, పుట్టిలు తదితర మత్స్య పరికరాల కొనుగోలుకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారులు బ్రహ్మయ్య, బి.ఎల్ల నాగన్న, ఎన్.గిడ్డయ్య, ఎన్.చిన్న ఎల్లాకృష్ణ, పి.లోకరాజు, పి.పెద్ద బొజ్జన్న, పి.చంద్రప్ప, పి.లక్ష్మన్న, ఎన్.ఆంజనేయులుతో పాటు మహిళా మత్స్యకారులు బేస్త చిన్నమ్మ, బేస్త అనసూయమ్మ, బేస్త పద్మావతి, బేస్త కళావతి తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండే చుక్కలు : డాక్టర్ రాహుల్




ప్యాపిలి జూన్ 27 (సీమ కిరణం న్యూస్) : పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేడు ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మరియు అనీ బూతులలో పోలియో చుక్కల వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. "నిండు జీవితానికి రెండే చుక్కలు" అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, రాఘవేంద్ర గౌడ్, మనోహర్ రెడ్డి, యమ్ పి హెచ్ ఎస్ సూపర్వైజర్ సరోజ,, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ రాహుల్ కోరారు.

## నేషనల్ పార రోయింగ్ పోటీలో ప్రతిభ

**ప్యాపిలి వాసి కొంగనపల్లి వెంకటనారాయణ**






ప్యాపిలి జూన్ 27 (సీమ కిరణం న్యూస్) : పారా రోయింగ్ నేషనల్ ఛాంపియన్షిప్, పారా ఇండో రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో నంద్యాల జిల్లా ప్యాపిలి పట్టణానికి చెందిన కొంగనపల్లె వెంకటనారాయణ ప్రతిభ కనపరచి బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. ఈ నెల 24వ తేది నుంచి 27 వరకు మహారాష్ట్ర పుణెలో జరిగిన అండర్-23 నేషనల్ రోయింగ్ ఛాంపియన్షిప్ సింగిల్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు. ఈ పోటీలకు అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, వెస్ట్ బెంగాల్, పంజాబ్, హరియాణా, కర్ణాటక, ఆర్మీ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. 26వ తేదీన జరిగిన పారా రోయింగ్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో రెండు కిలోమీటర్ల దూరాన్ని 8.20 నిమిషాల వ్యవధిలో, 27వ తేదీన జరిగిన పారా ఇండో రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో రెండు కిలోమీటర్ల దూరాన్ని 6.49 నిమిషాల వ్యవధిలో చేరుకొని రెండు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం

## ఎస్ఐగా పదోన్నతి పొందిన గోపాల్ కు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అభినందనలు

డోన్ టౌన్, జూన్ 27,(సీమ కిరణం న్యూస్): ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందిన గోపాల్ శనివారం డోన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే గోపాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో తన అనుభవాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.పదోన్నతి తనకు మరింత బాధ్యతను తీసుకువచ్చిందని, ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించేందుకు కృషి చేస్తానని గోపాల్ ఎమ్మెల్యేకు తెలిపారు.



## డోన్ లో పోలియో చుక్కలు అవగాహన ర్యాలీ




డోన్ టౌన్, జూన్ 27,(సీమ కిరణం న్యూస్): స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మహర్షి ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో కలసి పోలియో చుక్కల కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని మరియుపోలియో రహిత సమాజం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా జూన్ 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూన్ 27,(సీమ కిరణం న్యూస్): డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శనివారం డోన్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగినచర్యలుతీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

## బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్టుగా సర్టిఫై చేసిన ఘనులు



డోన్ టౌన్, జూన్ 27,(సీమ కిరణం న్యూస్): డోన్ కొండపేటకు చెందిన బెస్త శ్రీనివాసులు క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఈయన కర్నూలు పట్టణంలోని ఒమేగా హాస్పిటల్ నందు క్యాన్సర్ ట్రీట్మెంట్ తీసుకోవడం జరుగుతుంది. అయితే కొందరి తప్పిదాల వలన ఆరోగ్య మిత్రాలో పేషంట్ చనిపోయినట్టుగా అప్డేట్ చేయడంతో తనకు ట్రీట్మెంట్ ఆపివేశారని, ట్రీట్మెంట్ కొనసాగే విధంగా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కి పిజిఆర్ఎస్ నందు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుకలు







ప్యాపిలి జూన్ 27 (సీమ కిరణం న్యూస్) : ప్రవక్త ముహమ్మద్ మనవడైన ఇమామ్ హుస్సేన్, హుస్సేన్,వారి అనుచరుల త్యాగాలను స్మరిస్తూ పది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించే మొహరం వేడుకలు శనివారం ముగిశాయి. పట్టణంతోపాటు వివిధ గ్రామాల్లో పీర్ల సవారీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకట్రామి రెడ్డి, ఎస్ఐ నాగార్జున విస్తృత భద్రత ఏర్పాటు చేశారు. ఉత్సవం అనంతరం స్థానిక వెంగన్న బావి దగ్గర పీర్లను శుద్ధిచేసి ఆలాపన ప్రార్థనలు చేసుకుంటూ పీర్ల స్వాములను చావిడీలకు చేర్చారు.ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన మత పెద్దలు, యువతకు, ప్రజలకు సీఐ వెంకటరామి రెడ్డి, ఎస్సై నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సామరస్య వాతావరణాన్ని కొనసాగించాలని వారు కోరారు.

## రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు జీఎస్టీ జీఓఎం సిఫారసు

టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది. ఇక రూ.25 వేల పై చిలుకు ధర గల లగ్జరీ రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 నుంచి 28 శాతానికి పెంచాలని సూచించింది. రూ.15 వేల పై చిలుకు విలాసవంతమైన బూట్లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని పేర్కొంది.

## మధ్యతరగతి ఇండ్ల కొనుగోలు దారులకు ఐదు శాతంపై రూ.25 లక్షల రుణ పరపతి కల్పించాలి.. నారెడ్కో

ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుంది. దాని సాకారం కోసం సుదీర్ఘ కాలం ప్రణాళికతో ముందుకు సాగుతుంటారు. ప్రస్తుతం ఇండ్ల ధరలు ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోతున్న నేపథ్యంలో మధ్యతరగతి వర్గ ప్రజలకు వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) అధ్యక్షుడు జీ హరిబాబు కోరారు. ఐదు శాతం వడ్డీరేటుపై రూ.25 లక్షల వరకూ మధ్యతరగతి వర్గ ప్రజలకు ఇండ్ల కొనుగోలుకు రుణం ఇవ్వాలని కోరారు. మొత్తం దేశ జనాభాలో 30 శాతం మంది మధ్యతరగతి వర్గ ప్రజలు. వారంతా అద్దె ఇండ్లలోనే నివసిస్తుంటారు. ప్రస్తుతం ఇండ్ల రుణాలపై బ్యాంకులు 8.75 నుంచి 9 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయి. దీనివల్ల ఈఎంఐలు భారీగా ఉంటున్నాయి. ఈ పరిస్థితి నుంచి మధ్య తరగతి వర్గ ప్రజలను రక్షించడానికి రూ.25 లక్షల రుణ పరపతి కల్పించాలని హరిబాబు కేంద్రాన్ని కోరారు. '30 శాతం మంది మధ్యతరగతి వర్గ ప్రజల్లో మెజారిటీ రూ.50 వేల నుంచి రూ.70 వేల మధ్య వేతనం అందుకుంటున్నారు. వీరు ఈఎంఐల రూపంలో నెలకు రూ.15,000-20,000 చెల్లించగలరు. రూ.20 వేల ఈఎంఐ ప్రాతిపదికన ఇంటి కొనుగోలుకు రూ.20 లక్షల రుణం మాత్రమే లభిస్తుంది. ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ఇండ్ల నిర్మాణ ప్రాజెక్టులు చేపడుతున్న రియాల్టీ సంస్థలు రూ.20 లక్షల్లోపు ధరకు మధ్య తరగతి వర్గ ప్రజలకు ఇండ్లు సమకూర్చ గలవా?. రూ. లక్ష లోపు వేతనం తీసుకుంటున్న వారికి ఈ అవకాశమే లేదు' అని హరిబాబు పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇండ్ల అద్దెలు భారీగా పెరిగిపోయాయి. 2019 నుంచి దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఇండ్ల ధరలు 45 శాతం పెరిగితే, ఇండ్ల అద్దెలు 64 శాతం పెరిగాయి. 'ఐదు శాతం ఫిక్స్డ్ వడ్డీరేటుపై తొలి ఐదేండ్లలో రూ.20 లక్షల ఇంటి రుణం కల్పిస్తే ఈఎంఐ రూ.16 వేల నుంచి రూ.17 వేలకు దిగి వస్తుంది. వన్ బెడ్ రూమ్, ఒక హాలు, కిచెన్ గల ఇల్లు కొనుగోలు చేయడానికి వారు మరో రూ.10-15 లక్షలు రెగ్యులర్ వడ్డీరేటుపై రుణం పొందే అవకాశం ఉంటుంది' అని హరిబాబు తెలిపారు. లగ్జరీ, అల్ట్రా లగ్జరీ ఇండ్ల కోసం మొత్తం పది శాతం జనాభా నుంచి మాత్రమే డిమాండ్ ఉంది. మిగతా 60 శాతం మంది జనాభా ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలే. వారికి ఉచిత ఇండ్ల పథకాల ద్వారా సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునని హరిబాబు అన్నారు.

## ఐటీఆర్ ఫైలింగ్‌లో కొత్త రికార్డు 7.28 కోట్లు దాటిన ఐటీఆర్స్




గత ఆర్థిక సంవత్సరం ( 2023-24) ఐటీ రిటర్న్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. 2022-23 ఐటీ రిటర్న్‌తో పోలిస్తే 7.5 శాతం వృద్ధితో 7.28 కోట్ల పై చిలుకు ఐటీఆర్‌లు నమోదయ్యాయని ఆదాయం పన్ను విభాగం శుక్రవారం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం ఐటీఆర్ దాఖలు చేయడానికి జూలై 31తో గడువు ముగిసింది. 2024-25 అంచనా సంవత్సర ఐటీ రిటర్న్ జూలై 31 నాటికి 7.28 కోట్లకు పైగా ఫైల్ అయ్యాయి. 2023-24 అంచనా సంవత్సర ఐటీ రిటర్న్ 6.77 కోట్ల ఫైలింగ్స్ తో పోలిస్తే 7.5 శాతం ఎక్కువ అని ఓ ప్రకటనలో తెలిపింది. '2024-25 అంచనా సంవత్సరంలో మొత్తం 7.28 కోట్ల ఐటీఆర్ ఫైలింగ్స్‌లో కొత్త ఆదాయం పన్ను విధానం కింద 5.27 కోట్ల ఐటీఆర్‌లు ఫైల్ కాగా, పాత ఆదాయం పన్ను విధానం కింద 2.01 కోట్ల ఐటీఆర్‌లు ఫైల్ అయ్యాయి' అని వివరించింది. దీంతో పన్ను చెల్లింపుదారుల్లో సుమారు 72 శాతం మంది కొత్త ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటే, 28 శాతం మంది పాత ఆదాయం పన్ను విధానంలో ఐటీఆర్ ఫైల్ చేశారు. 2024-25 అంచనా సంవత్సరంలో అడిటింగ్ అవసరం లేని వేతన జీవులు ఐటీఆర్ ఫైల్ చేయడానికి 2024 జూలై 31 తుది గడువు. ఒక్క రోజే అత్యధికంగా 69.92 లక్షల ఐటీఆర్‌లు ఫైల్ అయ్యాయి. తొలిసారి ఐటీఆర్ ఫైల్ చేసిన వారు 58.57 లక్షల మంది ఉన్నారు. ఆదాయం పన్ను పరిధి విస్తృతం అవుతుందని చెప్పడానికి ఇది సంకేతం అని ఆదాయం పన్ను విభాగం వివరించింది. ఐటీఆర్ ఫైల్ చేయడం కోసం ఆదాయం పన్ను విభాగం ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీన.. అంటే ఆర్థిక సంవత్సరం తొలి రోజే 'ఈ-ఫైలింగ్ పోర్టల్'లో ఐటీఆర్ ఫామ్స్ (ఐటీఆర్-1, ఐటీఆర్-2, ఐటీఆర్-4, ఐటీఆర్-6) అందుబాటులోకి తెచ్చింది. ఇలా ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాడే ఐటీఆర్ ఫామ్స్ అందుబాటులోకి తేవడం చారిత్రాత్మకంగా నిలిచింది. మొత్తం 7.28 కోట్ల ఐటీఆర్‌ల్లో ఐటీఆర్ -1 ఫామ్ కింద 45.77 శాతం అంటే 3.34 కోట్లు, ఐటీఆర్-2 ఫామ్ కింద 1.09 కోట్ల మంది (14.93 శాతం), ఐటీఆర్-3 ఫామ్ కింద 91.10 లక్షల మంది (12.5 శాతం0, ఐటీఆర్ - 4 ఫామ్ కింద 1.88 కోట్ల మంది (25.77 శాతం), ఐటీఆర్ -5 నుంచి ఐటీఆర్ -7 ఫామ్స్ వరకూ 7.48 లక్షల మంది (1.03 శాతం) ఐటీఆర్ ఫైల్ చేశారు. 43.82 శాతం మంది 'ఈ-ఫైలింగ్ పోర్టల్'లో ఆన్ లైన్ ఐటీఆర్ యుటిలిటీ సేవలను వినియోగించుకుని ఐటీఆర్ ఫైల్ చేస్తే, మిగతా వారు ఆఫ్ లైన్ చానళ్ల ద్వారా దాఖలు చేశారు. మొత్తం 7.28 కోట్ల ఐటీఆర్‌ల్లో 6.21 కోట్ల పై చిలుకు ఐటీఆర్‌ల ఈ-వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారు. వాటిలో ఆధార్ ఆధారిత ఓటీపీ ద్వారా 5.81 కోట్ల పై చిలుకు (93.56 శాతం) మంది ఈ-వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నారు. జూలై 31 వరకూ వేతన జీవులు, ఐటీ ఫైల్ చేస్తున్న వారి నుంచి వచ్చిన సుమారు 10.64 లక్షల సందేహాలను ఈ-ఫైలింగ్ హెల్ప్ డెస్క్ నివృత్తి చేసింది.

# ఒక్క గంటలో రూ.12,295 కోట్లు రాబట్టి రికార్డ్ సృష్టించిన గౌతమ్ అదానీ!



దీపావళి ముహూర్తపు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ గౌతమ్ అదానీకి చాలా లాభదాయకంగా ఉంది. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లలో పెరుగుదల కనిపించింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీ మార్కెట్ క్యాప్ అత్యధికంగా పెరిగింది. 9 కంపెనీల మార్కెట్ క్యాప్ గురించి చూస్తే.. మొత్తం రూ.12,295 కోట్ల పెరుగుదల కనిపించింది. అదే సమయంలో అదానీ విల్మార్ మార్కెట్ క్యాప్ నష్టాలను చవిచూసింది. గౌతమ్ అదానీ గ్రూప్‌కి చెందిన ఏ కంపెనీ ఎంత లాభపడిందో, ఎవరు ఎంత నష్టపోయారో తెలుసుకుందాం.

**1.** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ క్యాప్ రూ.201.99 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.3,40,096.66 కోట్ల నుంచి రూ.3,40,298.65 కోట్లకు పెరిగింది.

**2.** అదానీ పోర్ట్, సెజ్ మార్కెట్ క్యాప్ రూ.3,747.85 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,97,386.32 కోట్ల నుంచి రూ.3,01,134.17 కోట్లకు పెరిగింది.

**3.** అదానీ పవర్ మార్కెట్ క్యాప్ రూ.1,581.35 కోట్లు లాభపడగా, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,28,658.62 కోట్ల నుంచి రూ.2,30,239.97 కోట్లకు పెరిగింది.

**4.** అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మార్కెట్ క్యాప్ రూ.102.11 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,17,209.15 కోట్ల నుంచి రూ.1,17,311.26 కోట్లకు పెరిగింది.

**5.** అదానీ గ్రీన్ ఎనర్జీ మార్కెట్ క్యాప్ రూ.5,369.88 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,53,128.38 కోట్ల నుంచి రూ.2,58,498.26 కోట్లకు పెరిగింది.

**6.** అదానీ టోటల్ గ్యాస్ మార్కెట్ క్యాప్ రూ.505.92 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.79,032.35 కోట్ల నుంచి రూ.79,538.27 కోట్లకు పెరిగింది.

**7.** అదానీ గ్రూప్: ఒకే ఒక్క కంపెనీ అదానీ విల్మార్ మార్కెట్ క్యాప్‌లో క్షీణతను చవిచూసింది. ఈ కంపెనీ రూ.279.43 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఆ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.44,981.88 కోట్ల నుంచి రూ.44,702.45 కోట్లకు తగ్గింది.

**8.** అదానీ గ్రూపునకు చెందిన సిమెంట్ కంపెనీ ఏసీసీ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ రూ.156.81 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.43,562.88 కోట్ల నుంచి రూ.43,719.69 కోట్లకు పెరిగింది.

**9.** అదానీ గ్రూపునకు చెందిన సిమెంట్ కంపెనీ అంబుజా సిమెంట్స్ మార్కెట్ క్యాప్ రూ.615.79 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,42,959.68 కోట్ల నుంచి రూ.1,43,575.47 కోట్లకు పెరిగింది.

**10.** అదానీ గ్రూప్ మీడియా సంస్థ ఎన్డీటీవీ మార్కెట్ క్యాప్ రూ.12.9 కోట్లు లాభపడింది. ఆ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,084.40 కోట్ల నుంచి రూ.1,097.30 కోట్లకు పెరిగింది.

**11.** అదానీ గ్రూప్‌కు చెందిన 10 కంపెనీల్లో 9 కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.12,294.6 కోట్లు పెరిగింది. ఒక కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.279 కోట్లకు పైగా నష్టాన్ని చవిచూసింది.

# ఇప్పుడు క్రెడిట్ కార్డ్ పొందడం అంత సులభం కాదు బ్యాంకులు కీలక నిర్ణయం



గత కొన్నేళ్ల నుంచి క్రెడిట్ కార్డుల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. బ్యాంకులు కూడా అధిక మొత్తంలో క్రెడిట్ కార్డులను జారీ చేశాయి. కానీ ఇప్పుడు క్రెడిట్ కార్డుల వల్ల సమస్య ఏర్పడటంతో కార్డుల జారీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. చాలా మంది క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) నుండి ఇటీవలి డేటా ప్రకారం, సెప్టెంబర్‌లో కొత్త క్రెడిట్ కార్డ్‌లను జోడించే వేగం గణనీయంగా తగ్గింది. ఇది ఆగస్టులో 9.2 లక్షల కొత్త కార్డుల నుండి సెప్టెంబర్‌లో 6.2 లక్షలకు పడిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 64% భారీ క్షీణతను సూచిస్తుంది. మొత్తం క్రెడిట్ కార్డ్‌ల సంఖ్య 106 మిలియన్లకు చేరుకుంది. చాలా మంది క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతుండటంతో ఇక నుంచి కార్డులు జారీ చేసే విషయంలో బ్యాంకులు జాగ్రత్త పడుతున్నాయి. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం కార్డుల జారీ విషయంలో వెనుకడుగు వేస్తున్నాయి. పెరుగుతున్న నష్టాల కారణంగా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంలో బ్యాంకులు ఇప్పుడు మరింత జాగ్రత్తగా మారాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ కార్డ్‌లు ముందున్నాయని, అయితే సమీప భవిష్యత్తులో క్రెడిట్ కార్డ్ పంపిణీ వేగం మందగించే అవకాశం ఉందని ఐడిబిఐ క్యాపిటల్ అనలిస్ట్ బంటీ చావ్లా చెప్పారు.

### నివేదిక ఏం చెబుతోంది?

ఆర్బీఐ ఇటీవల రిస్క్ ప్రమాణాలను మార్చింది. క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతుండటంతో వ్యక్తిగత రుణాలకు, ఇతర రుణాలపై ప్రభావం పడుతోంది. క్రెడిట్ కార్డ్, ఇతర రక్షణ లేని రుణ విభాగాలలో పెరుగుతున్న నష్టాలను నియంత్రించడం దీని లక్ష్యం. సెప్టెంబర్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 4.3 లక్షల కొత్త కార్డులను జారీ చేయగా, ఎస్‌బిఐ కార్డ్ 1.4 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ 53,000 కార్డులను జారీ చేశాయి.

### ఎవరి కార్డులు డిఫాల్ట్‌గా మారుతున్నాయి?

నివేదిక ప్రకారం, బ్యాంకుల క్రెడిట్ కార్డ్ పోర్ట్‌ఫోలియోలో డిఫాల్ట్ రేట్లు ఇప్పుడు 6%కి దగ్గరగా ఉన్నాయి. ఇది బ్యాంకింగ్ రంగానికి ఆందోళన కలిగించే విషయం. మధ్య ఆదాయ సమూహంలో క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్ రేటు ఎక్కువగా ఉందని ఆర్థిక సేవల పరిశోధన విభాగం అధిపతి సురేష్ గణపతి నివేదికలో తెలిపారు. ఆర్‌బిఐ వ్యక్తిగత రుణాల పరిధిని ఎత్తివేసిన తర్వాత మధ్యతరగతి వారికి బకాయిలు చెల్లించడానికి పరిమిత ఎంపికలు మిగిలిపోయాయని, ఇది పట్టణ ప్రాంతాల్లో మాంద్యం ఏర్పడిందని గణపతి చెప్పారు.

**పండుగల సమయంలో వినియోగదారుల ఖర్చు పెరిగింది:** ఆగస్టులో 1.6% ఉన్న లావాదేవీల వృద్ధి రేటు సెప్టెంబర్‌లో 0.5%కి తగ్గిందని ఆర్‌బిఐ డేటా చూపుతోంది. అయితే, పండుగ సీజన్‌లో వినియోగదారుల వ్యయం పెరిగింది. ఫలితంగా మొత్తం క్రెడిట్ కార్డ్ ఖర్చు ఆగస్టులో రూ. 1.69 లక్షల కోట్ల నుండి సెప్టెంబర్‌లో రూ. 1.77 లక్షల కోట్లకు పెరిగింది. ఇది ఏడాది ప్రాతిపదికన 23.8% పెరుగుదల.

### డిఫాల్ట్ ఎందుకు పెరుగుతోంది?

యువత తరచుగా వారి మొత్తం క్రెడిట్ పరిమితిని ఉపయోగించుకుంటాయి. ఫలితంగా డిఫాల్ట్‌లు పెరుగుతాయని, అనేక ఖాతాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ గా మారుతాయని నిపుణులు అంటున్నారు. అన్‌సెక్యూర్డ్ కన్స్యూమర్ లోన్‌లు ఇచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను ఆర్‌బిఐ ఇటీవల ఆదేశించింది.


# జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్? తో మీ కార్ సేఫ్.. అసలు ఇది ఎందుకు.?









జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది. ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ తో పోలిస్తే జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ కాస్త భిన్నంగా ఉంటుంది.

**1 / 5**

జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం. కంప్రహేన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ లో ఇన్సూరెన్స్ కంపెనీలు వాహనం ప్రస్తుత విలువ అంచనా వేసి క్లెయిం మొత్తాన్ని ఇస్తాయి. జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం. కంప్రహేన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ లో ఇన్సూరెన్స్ కంపెనీలు వాహనం ప్రస్తుత విలువ అంచనా వేసి క్లెయిం మొత్తాన్ని ఇస్తాయి.

**2 / 5**

అంటే తరుగుదలను తీసివేసి విలువ కడతాయి. ఈ విధానంలో క్లెయిమ్ 75% మాత్రమె వస్తుంది. అదే జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది. అంటే తరుగుదలను తీసివేసి విలువ కడతాయి. ఈ విధానంలో క్లెయిమ్ 75% మాత్రమె వస్తుంది. అదే జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది.

**3 / 5**

కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ తో పోలిస్తే జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ కాస్త భిన్నంగా ఉంటుంది. జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం.కంప్రహేన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ లో ఇన్సూరెన్స్ కంపెనీలు వాహనం ప్రస్తుత విలువ అంచనా వేసి క్లెయిం మొత్తాన్ని ఇస్తాయి. అంటే తరుగుదలను తీసివేసి విలువ కడతాయి. ఈ విధానంలో క్లెయిమ్ 75% మాత్రమె వస్తుంది. జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది. ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ తో పోలిస్తే జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ కాస్త భిన్నంగా ఉంటుంది.

ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. అయితే, దీనికి ప్రీమియం ఎక్కువ ఉంటుంది. సాధారణ కవర్ కంటే 20-25% ఎక్కువ ఉంటుంది. హై-ఎండ్, మిడ్-సిగ్మేంట్ కార్లకు ఈ పాలసీ మంచిది. ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. అయితే, దీనికి ప్రీమియం ఎక్కువ ఉంటుంది. సాధారణ కవర్ కంటే 20-25% ఎక్కువ ఉంటుంది. హై-ఎండ్, మిడ్-సిగ్మేంట్ కార్లకు ఈ పాలసీ మంచిది.

**4 / 5**

అలాగే చాలామంది ఈ రెండూ కాకుండా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తీసుకుంటారుఇది పేరుకే తప్ప.. ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వదువీలైనంత వరకూ జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ లేదా కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మంచిది. అలాగే చాలామంది ఈ రెండూ కాకుండా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తీసుకుంటారుఇది పేరుకే తప్ప.. ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వదువీలైనంత వరకూ జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ లేదా కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మంచిది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com